manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 243 | ఆదివారం | 16.03.2025



## నేడు జనగామ జిల్లాకు

# సీఎం రేవంత్‌రెడ్డి

### ▪ ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



**జనగామ, జనగామ ప్రతినిధి :** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పర్యటనకు ఏర్పాట్లు పూర్తయినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ సందర్భంగా పర్యటనకు సంబంధించి వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌పూర్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హైదరాబాద్ నుంచి టీఎస్‌ఎస్పీడీసీఎల్, సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ మేరకు జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్టైల్స్, ఫుడ్ ప్రొడక్ట్స్ స్టాళ్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ, విజయ డెయిరీ, ఉద్యాన వన శాఖ స్టాళ్లతో కలిపి మొత్తం ఆరు స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సుల పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



General News

# చేసేది గోరంత.. చెప్పేది కొండంత

- రైతులకు బోనస్ అనేది బోగస్
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది గోరంత అయితే చెప్పేది కొండంతలా ఉందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ 'కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కొంత సమయం ఇవ్వాలని సంవత్సరం పాటు మేం ఎక్కువగా మాట్లాడలేదు.. నమ్మకం కలగడానికి బాండ్ పేపర్స్ ఇచ్చింగ్రు.. డెడ్ లైన్ ఇచ్చింగ్రు.. చివరికి తేదీలు ఇచ్చింగ్రు.. కానీ అన్ని అంశాలపై మాట తప్పింగ్రు..' అని పల్లా ఫైర్ అయ్యారు. 'ఈ ప్రభుత్వం దారిదాపుగా ఇచ్చిన హామీలలో ఒక్క 10 శాతం మాత్రమే మొదలు పెట్టింగ్రు.. ఆ పది శాతంలో కూడా అరకొరగానే ఉన్నాయి తప్పా పూర్తిగా ప్రజలందరూ విశ్వాసం కలిగించే విధంగా ఏ ఒక్క పథకం ఇప్పటి వరకు పూర్తిగా నేరవేర్చలేదు. మిగితా 95 శాతం హామీలు కూడా కచ్చితంగా నేరవేర్చాలి. 1951 నుంచి ఎన్నో ప్రభుత్వాలు చూసాం.. కానీ ఇన్ని ప్రభుత్వాల్లో ఇలాంటి అహంకార ప్రభుత్వం ఎక్కడ చూడలేదు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత, అనుభవలేమితో.. అత్యంత తక్కువ కాలంలోనే అప్రతిష్ఠ మూట గట్టుకుంది. ఈ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక హక్కులను భంగం కలిగిస్తుంది. గ్రామాలు, తండాల్లో సమస్యలపై జర్నలిస్టులు ప్రశ్నిస్తే కేసులు పెట్టే దుస్థితి మాత్రం ఏనాడూ ఏ ప్రభుత్వంలో లేదు. ఇద్దరు మహిళా జర్నలిస్టుల పట్ల టెర్రరిస్టులాగా ప్రవర్తించారు. దయ చేసి వెంటనే జర్నలిస్టులు రేవతి, తన్వియాదవ్‌ను విడుదలచేయాలి' అని పల్లా కోరారు. 'తెలంగాణ రాష్ట్ర టీఎస్ ఉంటే టీజీగా మార్చారు. ఇంతకముందు కాకతీయ కళాతోరణం, చార్మినార్ ను తీసేస్తామంటే ఆనాడు ప్రజలు మేధావులు అందరూ తిరగబడడంతో వెనక్కి తగ్గారు. మరల కాకతీయుల కళాతోరణం, చార్మినార్ రాజముద్రల నుంచి తొలగించడం అంటే కచ్చితంగా చారిత్రక ద్రోహం తప్ప మరోకటి కాదు. తెలంగాణలో నీటిపారుదల విప్లవాన్ని కాకతీయులు తీసుకొచ్చారు. గొలుసుకట్టు చెరువులు, 46 వేల చెరువులను నిర్మించింది కూడా వీరే.. ఈ రోజు అనేక గ్రామాలు ఉన్నాయి.. గణపతి దేవుడి పేరు మీద గణపురం ఇలా రకరకాలుగా పేర్లు ఉన్నాయి. వాళ్లు పెట్టింగ్రని అన్నింటిని మార్చేస్తారా..' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లాలో ఉండే రామప్ప దేవాలయాన్ని రుద్రదేవుడు కట్టించాడు. ఈ దేవాలయానికి యూనిస్కో గుర్తింపు కూడా తీసుక వచ్చినం.. కాకతీయులు కట్టించారని చెప్పి టూరిజం తీసేస్తారా..' అని ప్రశ్నించారు. ఇక తెలంగాణ తల్లి నుంచి  బతుకమ్మను వేరుచేయడం అంటే తెలంగాణ బతుకును అవమానించడం తప్పా మరోకటికాదన్నారు. ఈ ప్రభుత్వం వ్యవసాయరంగాన్నీ నెంబర్ వన్ చేస్తామని గొప్పగా చెప్తాన్నారు. 2014లో 14, 15వ స్థానంలో ఉండే వరి విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పదాకతలో నెంబర్ వన్ గా చేసి 2024లో మీకు అందించామన్నారు. ఆనాడు 24 లక్షల మెట్రిక్ టన్నులు వస్తే 141 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను ఎఫ్‌సీఐకి గత ప్రభుత్వం అందించింది. దాన్ని ఇంకా మెరుగపరిస్తే తప్పకుండా మద్దతు ఇస్తామన్నారు. ఈ ప్రభుత్వం రైతు రుణమాఫీపై అబద్ధాలు చెబుతోందని, అక్కడ 100 శాతం రుణమాఫీ చేసినం.. ఇక్కడ 100 శాతం రుణమాపీ చేసినం అని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని, కానీ తన నియోజకవర్గంలో ఉన్న 127 గ్రామాల్లో ఏదైనా ఒక గ్రామానికి పోదాం.. ఏ ఒక్క గ్రామంలో అయినా 100 శాతం రుణమాఫీ జరిగినట్టుగా నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు.




# స్కాలర్‌షిప్‌ల కోసం భిక్షాటన

## వీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

జనగామ, మన చౌరాస్తా : పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పలువురు విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జనగామ జిల్లా కేంద్రంలో శనివారం వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రోడ్డుపైకి వచ్చి భిక్షాటన చేశారు. కాలేజీలకు స్కాలర్షిప్స్ విడుదల చేయమంటే ప్రభుత్వం నిధులు లేవని చెప్పడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, కాలేజీలు ముతపడితే ఎలా చదువుకోవాలని విద్యార్థులు ప్రశ్నించారు.  తాము  భిక్షాటన చేసి ప్రభుత్వానికి నిధులు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ఎఫ్ అధ్యక్షుడు మంగళంపల్లి రాజు, జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.





# 21న గౌడ కులస్థుల ధర్నాను జయప్రదం చేయాలి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా పేరు పెట్టాలని గౌడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మార్చి 21న తలపెట్టిన ఒక రోజు దీక్షా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌడ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం జనగామ జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్స్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గోపా నాయకులు కన్నా పరశు రాములు గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం వంగ సదానందం గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, బాల్నె వెంకట మల్లయ్య గౌడ్, దూడల సిద్ధయ్య గౌడ్, నామాల శ్రీనివాస్ గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్, మార్క ఉపేందర్ గౌడ్, అంబాల రఘునాథ్ గౌడ్, గడ్డం మనోజ్ కుమార్ గౌడ్, బైరగోని యాదగిరి గౌడ్, బూడిద నర్సయ్య గౌడ్, గూడేటి రామచందర్ గౌడ్, తండా రమేష్ గౌడ్, అంబాల సంపత్ గౌడ్, బైరి బాలరాజు గౌడ్, బాల్నే వెంకటేష్ గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, మూల వెంకటేశ్వర్లు గౌడ్, దూడల రాజాసంపత్ గౌడ్, బైరగోని రఘు గౌడ్, గైని శ్రీనివాస్ గౌడ్, పగిడిపల్లి రాజు గౌడ్, అంబాల వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.




# అర్ధరాత్రి అరెస్టులు

**జనగామ, మన చౌరాస్తా :** సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లాలోని పలువురు ప్రతిపక్ష నేతలను పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. శనివారం అర్ధరాత్రి 2 గంటలకు సీపీఎం, బీఆర్ఎస్‌కు చెందిన నాయకులకు పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో సీఎం నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి ప్రభాకర్, ముస్త్యాల దయాకర్, , ఉల్లెంగుల సంపత్ తదితరులు ఉన్నారు.



Local News



# ఎండిన పంటలకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి
- జనగామలో రాస్తారోకో

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో ఎండిన వరి, ఇతర పంటలకు ఎకరాకు రూ.50 వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని, నేడు ఘన్‌పూర్‌కు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రైతులకు భరోసా ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద సీపీఎం జిల్లా కమిటీ నిర్వహించిన రాస్తారోకోలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో భూగర్భ జలాలు తగ్గడంతో రైతుల పంటలు దారుణంగా ఎండిపోయినాయని అన్నారు. యాసింగిలో నీటి వనరులు ఆధారంగానే రైతులు తక్కువ ఎకరాల్లో పంటలు వేయడం జరిగిందని, వేసిన కొద్దిపాటి పంటలు కూడా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా చెరువులు, కుంటలు నింపకపోవడంతో ఎండిపోయాయని అన్నారు. రైతులందరికీ బ్యాంకు రుణాలు మాఫీ కాకపోవడం బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడం, రైతు భరోసా మొత్తం ఖాతాలో జమ కాకపోవడం, పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికార యంత్రాంగం నీటిపారుదల శాఖ అధికారులు జనవరి, ఫిబ్రవరి మాసాల్లో దేవాదుల కాలువల ద్వారా రిజర్వాయర్లు చెరువులు, కుంటలలో నీళ్లను నింపితే ఇలాంటి దారుణ పరిస్థితిలో ఉండేది కాదన్నారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యమే జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి జిల్లాలో పూర్తి స్థాయిలో ఎండిన పంటలను ఎనమరేషన్ చేయించి రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అహల్య, బొట్ల శేఖర్, బూడిద గోపి, ఎండి అజారుద్దీన్, నాయకులు బాల్నే వెంకటమల్లయ్య, కుర్ర ఉప్పలయ్య, దారావత్ మహేందర్, అజ్మీర సురేష్ నాయక్, కన్నెబోయిన బాలరాజ్, మంగ బీరయ్య, బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, మణిరత్నం బండ సౌందర్య, మల్లేష్ రాజా, సుధాకర్, కర్రే రాములు, కర్రే సత్తయ్య, కిష్టయ్య, ఓర్య నాయక్ పాల్గొన్నారు.




# ప్లేట్లు, వాటర్ బాటిల్స్ అందజేత

**నర్మెట, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ డైమండ్స్ ఆధ్వర్యంలో హన్మంతాపూర్ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు రూ.10 విలువ చేసే మీల్స్ ప్లేట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అధ్యక్షత వహించి మాట్లాడారు. లయన్స్ క్లబ్ అవసరార్థులకు సహాయం అందించడంలో ముందుంటుందని, క్లబ్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ నాగమల్ల సంతోష్ నాన్నగారి, క్లబ్ సభ్యులు బజ్జూరి శ్రీధర్ జన్మదినం ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు లయన్ గోడిశాల శివరామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగరాజు, కోశాధికారి పర్ష సిద్దయ్య, నాగమల్ల సంతోష్, బజ్జూరి శ్రీధర్, ఉపాధ్యాయులు గుర్రాల కరుణాకర్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు మమత, సంధ్య, ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ పాల్గొన్నారు.



## ఆలయానికి పరికరాల బహూకరణ

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మండలంలోని వాల్మీడి శివారులో శ్రీసీతారామ చంద్ర స్వామి ఆలయానికి దాతలు శనివారం పరికరాలు బహూకరించారు. రూ.42 వేలు విలువ చేసే హుండీలతో పాటు మరో రూ.25 వేలు విలువ చేసే డమరుకాన్ని ఆలయ అధికారులు, సిబ్బందికి పద్మ రత్తయ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు అందజేశారు. ఈవో మోహన్ బాబు, సూపరిండెండెంట్ వెంకటయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన వేళ ట్రాఫిక్ సూచనలు

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేపథ్యంలో పోలీసు శాఖ వాహనదారులకు కొన్ని సూచనలు సూచనలు చేసింది.

- లింగాల గణపురం మండలంలోని మొత్తం గ్రామాలు నెల్లుట్ల, కుందారం, కోలుకొండ, ఈరంటి, గూడూరు, ఇప్పగూడెం నుంచి వచ్చే వాహనాలు లక్ష్మీ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- రఘునాథపల్లి మండలంలోని కోమల్ల, గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామాల నుంచి వచ్చే వాహనాలు వయా రాఘవపూర్, కుర్చపల్లి ఇప్పగూడెం, నుండి లక్ష్మీ వెంచర్ లోకి పార్కింగ్ చేసుకోవాలి.
- రఘునాథపల్లిలోని మిగతా గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయ రఘునాథపల్లి, కంచనపల్లి, ఈరెంటీ, గూడూరు, ఇప్పగూడెం నుండి లక్ష్మీ వెంచర్ లోకి పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- స్టేషన్‌ఘన్‌పూ మండలంలోని ఇప్పగూడెం కోమటిగూడెం, రంగరాయగూడెం, సముద్రాల గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా ఇప్పగూడెం నుండి లక్ష్మీ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని చాగల్, కొత్తపల్లి, తాటికొండ, మీదికొండ, రాఘవపూర్ గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా రాఘవపూర్, కూర్చేపల్లి, ఇప్పగూడెం నుండి లక్ష్మీ వెంచర్లు పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది
- స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తానేదార్పల్లి నుండి వచ్చే వాహనాలు లక్ష్మీ వెంచర్లు పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని మిగతా గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా స్టేషన్ ఘన్పూర్ నుండి లక్ష్మీ రైస్ మిల్ వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- జాఫర్ గడ్ మండలంలోని జాఫర్గడ్, ఉప్పుగల్, తిమ్మంపేట, తెలుగు తమ్మడపల్లి, సాగరం, రేగడి తాండ, రఘునాథపల్లి, ఓబులాపూర్, కోణాయిచలం, దురియతాండ, తిమ్మాపూర్ గ్రామాల నుండి వచ్చే వాహనాలు లక్ష్మీ రైస్ వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- జాఫర్గడ్ మండలంలోని షాపల్లి హిమ్మత్ నగర్ గ్రామాల నుండి వచ్చే వాహనాలు వయా గూడూరు, ఇప్పగూడెం నుండి లక్ష్మీ వెంచర్ల పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- జాఫర్గడ్ మండలంలోని తీగారం సూరారం, మాగ్దూంతండా నుండి వచ్చే వాహనాలు వయా గూడూరు ఇప్పగూడెం నుండి లక్ష్మీ వెంచర్ లో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- చిల్పూర్, ధర్మసాగర్, వేలేరు మండలంలోని అయినవోలు అన్ని హనుమకొండ వైపు నుంచి వచ్చే వాహనాలు వయా స్టేషన్‌ఘన్‌పూర్ నుండి లక్ష్మీ రైస్ మిల్లు వెనుక భాగంలో పార్కింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.



### కుందనపు బొమ్మలా

# ఐశ్వర్య

కుందనపు బొమ్మ ఐశ్వర్యరాజేష్ తమిళంలో వరస సినిమాలతో మంచి ఫేమ్ సంపాదించుకొని, టాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఈ బ్యూటీ తెలుగులో స్టార్ హీరోల సినిమాలో అవకాశాలు దక్కించుకుంటూ, ఫుల్ జోష్‌లో ఉంది. హోమ్లీ క్యారెక్టర్స్ తో తెలుగు అభిమానుల మనసుదోచుకుంటుంది ఈ చిన్నది. మరీ ముఖ్యంగా సంక్రాంతికి వస్తున్నా సినిమాలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. సాధారణ గృహిణిలా నటించి, మంచి ఫేమ్ సంపాదించుకుంది. దీంతో ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు వస్తున్నట్లు సమాచారం. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో ఫుల్ యాక్టీవ్‌గా ఉండే ఈ బ్యూటీ తన వరస ఫొటో షూట్స్‌తో అభిమానులను అట్రాక్ట్ చేసుకుంటుంది. తాజాగా పట్టు చీరలో చూడటానికి చాలా అందంగా కనిపిస్తూ అందరినీ ఆకట్టుకుంది. పసుపు రంగు పట్టు చీరలో దానికి తగ్గట్లు బంగారు ఆభరణాలు ధరించి చాలా సింపుల్ లుక్‌లో అచ్చం తెలుగు అమ్మాయిలా చూడటానికి చాలా బాగుంది. ఈ ఫొటోస్ చూసిన వారందరూ పట్టు చీరలో ఐశ్వర్యా రాజేష్ చాలా అందంగా ఉంది. బ్యూటిఫుల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరీ మీరు కూడా ఈ ఫోటోస్ పై ఓలుక్ వేయండి.